


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 11 డిసెంబర్ 2025 10 పేజీలు


# నేడే తొలి విడత పంచాయతీ ఎన్నికలు



## - పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల తొలి విడతకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, జిల్లా అధికారుల పర్యవేక్షణలో ప్రభుత్వం పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొనగా, ఆశావాహులు, పార్టీ నేతలు, గ్రామ పెద్దలు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పోలింగ్ జరగనుండగా, అనంతరం రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఒకే దశలో పోలింగ్%-%కౌంటింగ్ జరగడం వల్ల గ్రామాల్లో రాజకీయ ఉత్కంఠ మరింత పెరిగింది. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద క్రమశిక్షణ, శాంతిభద్రతల కోసం సిబ్బందిని భారీగా మోహరించారు. ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు అందించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. పోటీదారులు చివరి నిమిషం వరకు తమ అనుచరులతో కలిసి ఇంటింటి తిరుగుతూ ఓట్ల కోసం ప్రయత్నాలు చేశారు. గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే ఓటర్లు వరుసగా నిలబడి తమ ప్రాధాన్యతను వ్యక్తం చేయడానికి సిద్ధంగా కనిపిస్తున్నారు.పోలింగ్ అనంతరం వెంటనే కౌంటింగ్ జరగడం వల్ల అభ్యర్థుల హృదయ స్పందనలు ఒక్కో నిమిషానికి మారేలా ఉన్నాయి. ఎవరి గెలుపు... ఎవరి ఓటమి... గ్రామాల భవిష్యత్ నాయకత్వం ఎవరికి దక్కనుందన్న ఉత్కంఠ పెరిగిపోతోంది.ఈ ఎన్నికలు గ్రామాల్లో ప్రజాస్వామ్య పండుగలా పోలింగ్ రోజు మారనుంది. (వివరాలు లోపలి పేజీల్లో)









### ఎగువ మానేరు కాలువలో...

# చెత్త తొలగింపు..!

- ఆయకట్టు అన్నదాతల హర్షం
- చివరి ఆయకట్టుకు నిరందేలా చర్యలు...
- జెసిబి సహాయంతో కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్న ఇరిగేషన్ అధికారులు

2లో

సూర్య ఎఫెక్ట్

సూర్య గంభీరావుపేట





సూర్య

03 Dec 2025 - Page 1

ఎగువ మానేరు కాలువ ఇలా..

నీరు ముందుకెళ్ళేదేలా..?

- నర్మాల ఎడమ కాలువలో పేరుకు పోయిన చెత్త చెదారం
- ఆయకట్టు అన్నదాతల ఆందోళన
- పూడిక తీయకుంటే చివరి ఆయకట్టుకు నీరు ప్రశ్నార్థకమే..?
- చివరి ఆయకట్టుకు నీరందేనా..?

సూర్య, గంభీరావుపేట

### ఆటో కార్మికులను మోసం చేసిన

# కాంగ్రెస్ సర్కార్

- సిరిసిల్లలో రాష్ట్ర ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- ఆటో డ్రైవర్లకు బాకీ ఉన్న 1,560 కోట్ల బాకీని తక్షణమే చెల్లించాలని డిమాండ్
- ఆటో డ్రైవర్ల సంక్షేమానికి పోరాటం తప్పదు
- ఆటో డ్రైవర్లకు ఆత్మీయ బరోసా కార్యక్రమంలో భాగంగా ప్రమాద బీమా బాండ్ల పంపిణీ

సూర్య రాజన్న సిరిసిల్ల.

2లో






# ఎగువ మానేరు కాలువలో... చెత్త తొలగింపు..!

**సూర్య గంభీరావుపేట**

ఎగువ మానేరు కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి అధ్వానంగా తయారవ్వడంతో.. "ఎగువ మానేరు కాలువలు ఇలా.. నీరు ముందుకెళ్ళేదెలా..? నర్మాల ఎడమ కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారం, ఆయకట్టు అన్నదాతల ఆందోళన, పూడిక తీయకుంటే చివరి ఆయకట్టుకు నీరు ప్రశ్నార్థకమే..? చివరి ఆయకట్టుకు నీరందేనా..? అనే "శీర్షికన "సూర్య" ఈ నేల 3న ప్రచురించగా.. ఇరిగేషన్ అధికారులు స్పందించారు. జెసిబి సహాయంతో ..ఎగువ మానేరు ఎడమ కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారం ముళ్ళ పొదలను తొలగిస్తున్నారు.కుడి కాలువ ద్వారా



గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల పరిధిలో దాదాపు 13వేల ఎకరాల వరకు సాగునీరు,ఎడమ కాలువ ద్వారా దాదాపు 600ఎకరాల సాగు నీరు అందనుంధి. కాలు వలను శుభ్రం చేస్తుండడంతో చివరి ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలువలో పేరుకుపోయిన చెత్త తొలగింపునకు కృషిచేసిన "సూర్య దినపత్రిక "కు ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

**చివరి ఆయకట్టుకు నీరందేల చర్యలు..**

ఎగువ మానేరు కుడి, ఎడమ కాలువల ద్వారా చివరి ఆయకట్టుకు నీరందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎడమ కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, ముళ్లపొదలను జెసిబి సహాయంతో తొలగిస్తున్నాం. ఆయకట్టు రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. చివరి ఆయకట్టుకు నీరందేలా కృషి చేస్తాం.

**- నర్సింగ్,ఇరిగేషన్, డిఈ**

# ఆటో కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్రంలోని ఆటో కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. రాజన్న సిరిసిల్లజిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఆటో డ్రైవర్ల ఆత్మీయ భరోసా కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందని, ఆటో డ్రైవర్లకు పెండింగ్లో ఉన్న 1,560 కోట్ల బాకీని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుంటే హైదరాబాద్లో మహా ధర్నాకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆటో అన్నలతో బిఆర్ఎస్కు ఉన్న అనుబంధం కొత్తది కాదన్న కేటీఆర్, తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆటో డ్రైవర్లు కూడా ముందుండి పోరాడారని,కేసీఆర్కు మద్దతుగా నిలబడ్డారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని సుమారు 7 లక్షల మంది ఆటో కార్మికులకు, అడగకుండానే, మ్యానిఫెస్టోలో పెట్టకుండానే 5 లక్షల ప్రమాద బీమాను కల్పించారని వివరించారు.ఆటో డ్రైవర్లతో పాటు, అసంఘటిత రంగంలోని దాదాపు పదమూడున్నర లక్షల మంది డ్రైవర్లకు (వ్యాన్లు, జీపులు, ట్రాక్టర్లు, టాక్సీలు, లారీలు)



కూడా 5 లక్షల ప్రమాద బీమా కల్పించిన నాయకుడు కేసీఆర్ అని గుర్తుచేశారు. సిరిసిల్ల జిల్లా కార్మిక, ధార్మిక, కర్షక క్షేత్రమని, నేతన్నలు, కర్షకులు (రైతులు), ధార్మికులు ఇక్కడ పెద్ద ఎత్తున ఉంటారని వివరించారు.

**- కాంగ్రెస్ మోసపూరిత పాలన-రెండేళ్లలో కాంగ్రెస్ వైఫల్యం**

రాష్ట్రంలో మార్పు, మార్పు అంటూ జరిగిన మోసం ఎలా ఉంటుందో రెండేళ్లలో ప్రజలకు అర్థమైందని కేటీఆర్ విమర్శించారు. రైతులు, యువత, మహిళలు సహా అందరినీ 420 హామీలు ఇచ్చి మోసం చేశారని, కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో 162 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

**- అన్ని రకాల వాహనాల డ్రైవర్లకు సొంత ఖర్చులతో ప్రమాద బీమా**

ఆటో డ్రైవర్ల హక్కుల సాధనకు తాము అండగా ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న అన్ని రకాల వాహనాల డ్రైవర్లకు సంక్రాంతి లోపు బిఆర్ఎస్ పార్టీ తరఫున బీమా కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు పెట్టకుంటే, ఫిబ్రవరిలో హైదరాబాద్లో మహా ధర్నా చేద్దామని పిలుపునిచ్చారు. "కాంగ్రెసోడు ఊరికే ఇవ్వడు. గల్లా పట్టి అడిగితేనే ఇస్తాడు" అని అందుకే పోరాటం తప్పదని అన్నారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 లక్షల నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఒక క్రెడిట్ సొసైటీ (కోఆపరేటివ్ సొసైటీ) గా ఏర్పడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు,వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ, నేలకొండ అరుణా రాఘవరెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, పార్టీ సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్ తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు నాయకులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**- కొతపల్లి, కరీంనగర్ రూరల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మొదటి విడతలో గురువారం నిర్వహించునున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సప్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న కరీంనగర్ రూరల్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కరీంనగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొత్తపల్లి మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రా ల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయా లని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్ ఉన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (DLSA) ఆదేశాలతో ప్రభుత్వ ఐటీఐలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మానవ హక్కులు %-% న్యాయ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పెరుక రంగయ్య పటేల్, సిహెచ్. చంద్రప్రకాష్ రెడ్డి, ఏ. కిరణ్ కుమార్, మాన్వాడ రామాంజనేయులు ముఖ్య వక్తలుగా పాల్గొని రాజ్యాంగ ప్రాథమిక హక్కులు, ఉచిత న్యాయసహాయం, డ్రగ్స్ వినియోగం%-%రవాణాపై కఠిన శిక్షలు, ర్యాగింగ్ నేరపరమైన పరిణామాలు, బాలల రక్షణ చట్టాలు, మహిళలపై పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక నిబంధనలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ప్రిన్సిపల్ కే. అశోక్ కుమార్ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన యువత భవిష్యత్తుకు అవసరమని పేర్కొన్నారు. సదస్సులో ఐటీఐ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు, అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా హత్య కేసులో, నిందితుని అరెస్ట్ రిమాండ్‌కి తరలింపు

## - హత్య కేసు వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి రఘు చందర్

**ఎండపల్లి /వెల్గటూర్ /సూర్య**

మహిళను హత్య చేసిన ఘటనలో నిందితున్ని వెల్గటూర్ పోలీసులు అరెస్ట్ చేశారు, డి.ఎస్.పి రఘు చందర్ మహిళా హత్యకు గల కారణాలను వివరించారు, పోలీసుల కథనం ప్రకారం , వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన మండలి నరేష్(33) ఉపాధి కోసం ఐదు సంవత్సరాల క్రితం తన భార్య పిల్లలతో హైదరాబాద్ వెళ్లి అక్కడ సుచిత్రలోని ఎస్బిఐ కాలనీలో నివాసం ఉన్న సమయంలో నిందితునికి, ప్రస్తుత నివాసం హైదరాబాద్ లో ఉంటూ,నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన అతినారపు అలివేలు (38)తో పరిచయం ఏర్పడింది మృతురాలకు ఇద్దరు కొడుకులు సంతానం కలిగి సంసారం విషయంలో వచ్చిన గొడవల వలన తన భర్తతో విడాకులు తీసుకున్నది, ఈ క్రమంలో నిందితునికి మృతురాలి పరిచయం అక్రమ సంబంధం గా ఏర్పడింది వీరి అక్రమ సంబంధం నిందితుని భార్యకు తెలియగా ఆమె రెండు సంవత్సరాల క్రితం తన తల్లిదండ్రుల వద్దకు పిల్లలతో పాటు వెళ్లి అక్కడే ఉంటున్నది. దానితో మృతురాలు తన భార్య పిల్లలను వదిలి తనను పెళ్లి చేసుకోవాలని నిధిని తరచూ ఇబ్బంది పెడుతూ ఉండేది, అలాగే నిదుర ఇంటికి స్తంభంపల్లి గ్రామానికి కూడా వెళ్లి గొడవ చేస్తుండేది. 2024 సంవత్సరంలో వారిద్దరికీ డబ్బులు అవసరం ఉండగా మంచిర్యాలలో కుశలక్ష్మి అను ఆమెను ఇద్దరు కలిసి హత్య చేసి ఆమె వద్ద ఉన్న బంగారం దొంగిలించారు ,ఆ హత్య కేసులో ఈ సంవత్సరం వాళ్ళిద్దరు నిందితులుగా దొరకగా మంచిర్యాల పోలీస్ ఆదిలాబాద్ జిల్లా జైలుకు పంపడం జరిగింది, ఇటీవల మూడు నెలల క్రితం జైలు నుంచి విడుదలైన వారు, మంగళవారం సాయంత్రం సమయంలో మృతురాలు స్తంభంపల్లి గ్రామంలోని నిందితుని ఇంటికి వచ్చి నిందితుని ఇంటి వద్దనే ఉంటానని తనను పెళ్లి చేసుకోవాలని లేదంటే తన పేరు మీద తన కుటుంబ సభ్యుల పేరు రాసి ఇంటి ముందు ఉన్న బావిలో దూకి చనిపోతానని బెదిరించి నిందితునితో గొడవ పెట్టుకున్నది దానితో మృతురాలిని నిందితుడు ఎలాగైనా ఆమెను అడ్డు తొలగించుకోవాలనే ఉద్దేశంతో అక్కడే ఉన్న రోకలిబండతో మృతురాలు తలపై బలంగా పలుమార్లు కొట్టగా తలపై తీవ్ర గాయాలై మృతురాలు అక్కడికక్కడే రక్త పడుగులు మృతి చెందింది తర్వాత నిందితుడు వెలగటూర్ పోలీస్ స్టేషన్కు వచ్చి లొంగిపోవడం జరిగింది, పై సంఘటనపై వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ కేసు నమోదు చేయగా , ధర్మపురి సీఐ ఏ రామ్




నర్సింహారెడ్డి కేసును దర్యాప్తు చేపట్టి దర్యాప్తులో భాగంగా మృతురాలని హత్య చేయడానికి ఉపయోగించిన రోకలిబండను చరవానిని నిందితుని చరవానీ,ని స్వాధీనపరుచుకున్నారు, నిందితుడు మండల నరేష్ ను ధర్మపురి ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు,

# సమ్మక్క - సారక్క జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - ఏర్పాట్లపై అధికారులతో కలిసి విస్తృత పరిశీలన

**సూర్య, వేములవాడ**

రాబోయే సమ్మక్క-సారక్క జాతర దృష్ట్యా వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అధికారులతో కలిసి విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన దేవస్థానం అధికారులతో కలిసి భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఉచిత దర్శనం, కోడె క్యూలైన్, 100 క్యూలైన్, 300 క్యూలైన్, కళ్యాణ కట్ట, విఐపి రోడ్డు క్యూలైన్లు పరిశీలించి, అక్కడ



అవసరమైన వసతులను సమీక్షించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న క్రింది అమరికలను ఆయన పరిశీలించారు. త్రాగునీటి సదుపాయం, దిశానిర్దేశం కోసం సైన్ బోర్డులు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, మూత్రశాలలు, స్నానాల గదులు (షవర్స్), లైటింగ్ సదుపాయాలు, ఫ్యాన్లు, సీసీ కెమెరాల వ్యవస్థ, భద్రతా రంగు లైన్ మార్కింగులు, స్వామివారి - అమ్మవారి గోడలపై డిజైన్స్, శానిటైజేషన్ ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు సంబంధిత పనులను త్వరితగతిన పూర్తి చేసి, జాతర రోజుల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయి సన్నాహాలు చేయాలని ఆదేశించారు.

# పోలింగు సర్వం సిద్ధం

## - పోలింగ్ సామాగ్రీ పంపిణీ చేసిన అధికారులు

**సూర్య రుద్రంగి**

మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో భాగంగా నేడు (గురువారం) రుద్రంగి మండలంలో జరుగునున్న గ్రామ పంచాయితీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీఓ నటరాజ్ తెలిపారు. రుద్రంగి మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో డీఆర్డీఓ శేషాద్రి ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ నటరాజ్ అధికారులకు పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 10 గ్రామపంచాయితీలు ఉండగా ఇప్పటికే 7 గ్రామపంచాయితీలు ఏకగ్రీవం కాగా రుద్రంగి, మానాల, దేగావతండా గ్రామపంచాయితీల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.




మండలంలో మొత్తం 38 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో నలుగురు సిబ్బందితో పాటు అదనంగా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట(1) వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచామని, మండలంలో ఇద్దరు (2) సీఐలు, ముగ్గురు(3) ఎస్ఐలు, 60 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తారని, పోలీంగ్ కేంద్రంలో పీఓలకు తప్ప ఎవరికి మొబైల్ ఫోన్లు అనుమతి లేదని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, ఎస్ఐ శ్రీనివాస్, ఎఓ ప్రియదర్శిని, ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జై సేవాలాల్ తండా సర్పంచ్, ఉపసర్పంచ్ ఏకగ్రీవం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలం జై సేవాలాల్ ఊరు తండా సర్పంచ్, ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు. నూతనంగా ఏకగ్రీవమైన సర్పంచ్, ఉప సర్పంచులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఇరువురిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఏకగ్రీవం కావడానికి కృషి చేసిన తండా వాసులను



అభినందించారు. తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. అన్ని ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు వారి కేటాయించిన గుర్తులపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని గ్రామాల్లో చేయి తిరిగే వారిని సర్పంచులుగా ఎన్నుకుంటే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. తను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో అండగా ఉంటానని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి దోహదపడాలని తెలిపారు.

# ఈవీఎంల గోడౌన్ తనిఖీ చేసిన ఎన్నికల సంఘం సీఈఓ

## - ఈవీఎంలను పరిశీలించిన సీఈఓ సుదర్శన్ రెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ వద్ద ఉన్న ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)ల గోడౌన్ ను ఎన్నికల సంఘం ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. సాధారణ తనిఖీలో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ వద్ద ఉన్న ఈవీఎంల గోడౌన్ తనిఖీ చేసేందుకు ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి సీఈఓ సుదర్శన్ రెడ్డి చేరుకోగా, జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఈఓ.. ఇంచార్జి కలెక్టర్ తో పలు అంశాలపై చర్చించారు. అక్కడి నుంచి సీ ఈ ఓ నేరుగా సర్దాపూర్ లోని ఈవీఎం గోడౌన్, ఈవీఎంలను ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేష్ కుమార్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



# సోలార్ విద్యుత్తుతో 24 గంటల నీటి సరఫరా

## - సర్పంచ్ అభ్యర్థి మోర లక్ష్మీ రాజం

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మోర లక్ష్మీరాజం మండల కేంద్రంలోని గాంధీనగర్, అంబేద్కర్ చౌరస్తాలో ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లకు పాత బోరుబావులను పునరుద్ధరించి సోలార్ కరెంటు ద్వారా 24 గంటల నీటి సరఫరా, క్రీడా మైదానం, వైకుంఠ రథం, ఏర్పాటు చేస్తానని హామీలు ఇస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలుపుతూ బ్యాలెట్ పేపర్ ఆరో నెంబర్ అయినా రిమోట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు 'చెల్మెడ ' భరోసా

## - ఉచిత ఆరోగ్య కార్డులు ఇస్తానని వెల్లడి

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్ల అందరికీ చల్మెడ ఆసుపత్రి తరఫున త్వరలోనే ఆరోగ్య కార్డులు అందిస్తామని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు అన్నారు. బుధవారం జిల్లాలోని తెలంగాణ భవన్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన కేటీఆర్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ తరఫున జిల్లాలోని ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమాను కేటీఆర్ అందివ్వడం చాలా ఆనందంగా ఉందని, అలాగే వారి కుటుంబానికి భరోసాను కల్పించిన వారు అవుతారని ఆయన అన్నారు. చల్మెడ ఆసుపత్రి తరఫున త్వరలోనే జిల్లాలోని ఆటో డ్రైవర్ల అందరికీ ఆరోగ్య భీమాను స్వయంగా అందిస్తామని ఆయన తెలిపారు. దీంతో ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బెల్టు షాపులను నివారించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




బెల్ట్ షాపులకు మద్యం దుకాణాలు నిబంధనలు అతిక్రమించి మద్యంను సరఫరా చేస్తున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం, ఎర్ర జెండా బీడీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కామ్రేడ్ మచ్చ అనసూర్య ఆధ్వర్యంలో సిరిసిల్ల ప్రొబిషన్ అండ్ ఎక్స్చేంజ్ సిఐకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం మద్యం పాలసీ మీదనే ఆధారపడి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నదని విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించడం వలన సామాన్య ప్రజలను మద్యం మత్తులో పడి తమ జీవితాలు సర్వనాశ నం చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే నిబంధనలు అతిక్రమించిన పర్మిట్ రూములు, బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంతం సుజాత, గడదాస్ లత, రాజేశం, జి. దేవదాస్, ఆకేనా సత్తయ్యలు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందంకు కేటీఆర్ శుభాకాంక్షలు

**సూర్య, వేములవాడ**



భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను బుధవారం రాజన్న సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల సదానందంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఉన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల




# మొదటి విడత సర్పంచ్ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం బీమారం, కోరుట్ల, మెట్పల్లిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను అదనపు ఎస్పీ తో కలిసి సందర్శించారు. ఈ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రిని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అదే స్ఫూర్తితో సర్పంచ్



ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహిస్తామని అన్నారు. మొదటి విడతకి సంబంధించి 1172 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ జరుగుతుంది అని దీనికి సంబంధించి 843 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని అన్నారు. పటిష్ట ఎస్కార్ట్‌తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుంది 46 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికలలో పోలీసుల విధివిధానాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్‌లు, మందుగుండు సామాగ్రి,ఇంక్ బాటిల్స్,వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లరాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కాగా అమలు చేస్తామన్నారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి,డిఎస్పీలు వెంకటరమణ, రాములు, సి.ఐలు,ఆర్.ఐలు, ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ధర్మానాయక్ తండాలో సర్పంచ్ అభ్యర్థి లావుడ్య చందు నాయక్‌కు పెరుగుతున్న ఆదరణ

**- మూడు సార్లు ఓడిపోయినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి**

**- జనం మెచ్చిన నాయకునిగా గుర్తింపు - కత్తెర గుర్తు వైపు ఆకర్షితులవుతున్న ఓటర్లు**

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలం ధర్మానాయక్ తండాలో సర్పంచ్ అభ్యర్థి లావుడ్య చందు నాయక్ కు రోజురోజుకు ఆదరణ పెరుగుతున్నట్టు గ్రామ ప్రజలు చర్చించు కుంటున్నారు. మూడు సార్లు ఓడిపోయినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేసి జనం మెచ్చిన నాయకునిగా గుర్తింపు పొందిన లావుడ్య చందు నాయక్ కు కేటాయించిన కత్తెర గుర్తు వైపు ఓటర్లు ఆకర్షితులవుతున్నారు. చందు నాయక్ ఉమ్మడి సారంగాపూర్ మండల జెడ్పిటీసీ అభ్యర్తిగా, ఒక సారి ఉమ్మడి లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ అభ్యర్తిగా, కొత్తగా ఏర్పడిన ధర్మానాయక్ తండా నుండి సర్పంచ్ అభ్యర్తిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ప్రజాసేవ చేయాలనే తపనతో అనునిత్యం ప్రజల వెన్నంటి ఉండి వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే ప్రజల మనిషిగా మంచి గుర్తింపు పొందిన లావుడ్య చందు నాయక్ మరో సారి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనకు ఈ సారి సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి సహకారంతో



ఫంక్షన్ హాల్ నిర్మాణం, వికలాంగులకు ఉపకారణాలు, ప్రతి వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని ప్రచారం చేస్తున్నారు.శీత్లా భవాని గుడి పునర్నిర్మాణం, గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, యూత్ కు ఉపయోగపడే లైబ్రరీ, స్పోర్ట్స్ కిట్లు, ఆటస్థలం, మినీ స్టేడియం ఏర్పాటు తన కల అని ఓటర్లకు వివరిస్తున్నారు. గ్రామ పంచాయతీని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దాలని తన చిరకాల కోరిక అని ప్రచారం చేస్తున్నారు. తనకు ఎలాంటి పదవి లేకపోయినా ప్రజా సేవకే అంకితమై వారి సేవ కోసం పరితపిస్తున్న చందు నాయక్ శీత్లా భవాని దేవాలయం వెనుక స్వచ్ఛందంగా 200 మామిడి చెట్లు నాటి గ్రామం పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు. తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే ధర్మనాయక్ తండాను మండలంలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. చందు నాయక్ ప్రజాసేవను సేవానిరతిని గుర్తించిన ఓటర్లు ఆయనకే పట్టం కట్టాలని చూస్తున్నట్లు గ్రామంలో చర్చ కొనసాగుతుంది. తనకు ఎలాంటి పదవి లేకపోయినప్పటికీ గ్రామానికి ఎంతో సేవ చేసిన చందు నాయక్ సర్పంచ్ గా విజయం సాధించడం ఖాయం అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# లక్ష్మీదేవిపల్లిలో సర్పంచ్ అభ్యర్థి మ్యాకల శేఖర్‌కి ఓటర్ల నిరాజనం

**- టూత్ పేస్ట్ గుర్తు వైపు ఓటర్ల చూపు - గెలుపు ఖాయమంటున్న రాజకీయ విశ్లేషకులు**

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలం లక్ష్మీదేవి పల్లి లో సర్పంచ్ అభ్యర్థి మ్యాకల శేఖర్ కి ఓటర్లు నిరాజనం పలుకుతున్నారని స్థానికంగా చర్చ కొనసాగు తుంది. ఎల్లవేళలా గ్రామాన్ని అంటిపెట్టుకుని ఉంటూ ప్రజా సేవను తన బాధ్యతగా భావించి అందరి మన్ననలు పొందుతున్న మ్యాకల శేఖర్ గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. లక్ష్మీదేవి పల్లి గ్రామ సర్పంచ్ స్థానం ఎస్సీ జనరల్ కు కేటాయించగా గ్రామ ప్రజల్లో నిత్యం కలివిడిగా ఉండే శేఖర్ సర్పంచ్ గా బరిలో నిలిచాడు. శేఖర్ కి టూత్ పేస్ట్ గుర్తు కేటాయించగా ఓటర్లు టూత్ పేస్ట్ గుర్తు వైపే మొగ్గు చూపుతున్నారు. గ్రామ వీధి దీపాలు, తాగునీటి వ్యవస్థ సరిగా పనిచేసేలా పర్యవేక్షణ, ఎలాంటి ఇబ్బందులు ఎదురైన నీటి వసతి కల్పించడం,మురుగు కాలువలు, రోడ్ల శుభ్రత కోసం రెగ్యులర్ క్లీనింగ్ పర్యవేక్షణ, గ్రామంలోని ప్రధాన జంక్షన్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ఫిల్టర్ వాటర్ ప్లాంట్ నిర్మాణం, కొత్తకుంట దగ్గర బతుకమ్మ సంబరాల కోసం ఫంక్షన్ హాల్ నిర్మాణం, సిసి రోడ్ల ఏర్పాటు, యువకుల కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని, నల్ల పోచమ్మ గుడి దగ్గర బ్రిడ్జి నిర్మాణం, ప్రతినెల గ్రామ పెద్దల సమక్షంలో గ్రామసభ ఏర్పాటు చేస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, గ్రామంలోని మందొాట చుట్టు ప్రహరి గోడ నిర్మాణం చేస్తానని ఓటర్లకు వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నాడు. నిరంతరం గ్రామ అభివృద్దే ధ్యేయంగా పరితపించే శేఖర్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండగా ఓటర్లు మ్యాకల శేఖర్ కి



ప్రచారంలో బ్రహ్మరథం పలుకుతున్నారు. లక్ష్మీదేవి పల్లి గ్రామంలో మ్యాకల శేఖర్ కి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తే సర్పంచ్ గా గెలవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో మొదటి విడత 7 మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం మేడిపల్లి, కథలాపూర్, మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండలాల్లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, సిబ్బంది బాధ్యతల పంపిణీ, లాజిస్టిక్స్ ఎన్నికల మెటీరియల్ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ బి. రాజ గౌడ్, జెడ్పీ సీఈవో గౌతంరెడ్డి, కోరుట్ల-మెట్పల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సమాజ సేవలో ముదాం రవి

**సూర్య - కథలాపూర్**

సమాజ సేవలో ముందున్న ఉంగరం గుర్తు సర్పంచి అభ్యర్థి ముదాం రవి గెలుపు ఖాయం అయ్యింది. కరోనా సమయంలో కరోనా సోకి న వ్యాధి గ్రస్తులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి ప్రజల మన్ననలు పొందారు.గ్రామంలో ఎవరైన మరణిస్తే అట్టి బాడిని భద్రపరచడానికి డీ ఫ్రీజర్‌ను అందించారు. నిరు పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాల వస్తువులను అందించి వారికి పెద్ద దిక్కయ్యారు.గత ఎన్నికల్లో తక్కువ ఓట్ల మెజారిటీతో ఓడిపోయి కూడా ప్రజలకు అం దుబాటులో ఉంటూ నేను మీ వాడినే అంటూ ప్రజలు మెచ్చేలా ఒక సేవకుడిగా ఉన్నారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా ముందుంటూ నేడు జరిగే సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధిస్తారని గ్రామస్తులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నా గుర్తు ఉంగరం గుర్తు పై ఓటు వేసి ఆత్యాదిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.నేను గెలిచిన వెంటనే ప్రజలు హర్శిం చేలా పాలనా కొనసాగిస్తూ,అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.




## జగిత్యాలలో రోడ్డు విస్తరణ పనుల కోసం కేంద్రమంత్రిని కలిసిన నిజామాబాద్ ఎంపీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురికి గతంలో జగి త్యాల నియోజకవర్గంలోని జగి త్యాల రురల్ మండల్ అనంతరం గ్రామంలోనిలో లెవెల్ బ్రిడ్జ వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడడం, నిత్యం ప్రమాదాలు జరగడం జగిత్యాల అర్బన్ మండల్ అంబారిపేట్ రోడ్డు విస్తరణ రైల్వే అండర్ పాస్ పనుల గురించి గతంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి వినతి పత్రం అందించి రోడ్డు పనుల గురించి వివరించారు. బుధవారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరిని కలిసి వారికి వినతి పత్రం అందించగా మంత్రి సానుకూలంగా స్పందించి త్వరగా పనులు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**- ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల పరిశీలన - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య ముత్తారం**



ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల పరిశీలనలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎన్నికల ఏర్పాట్ల సమీక్షలో భాగంగా బుధవారం ముత్తా రం మండలంలోని పలు ఎన్నికల డిస్ట్రి బ్యూషన్ సెంటర్లను పరిశీలించా రు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకో వాలని అన్నారు ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, అంతరాయం లేకుండా జరుగేలా అన్ని శాఖలకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఈవీఎంలు, వివి ప్యాడ్ యంత్రాలు, పోలింగ్ సిబ్బంది రాకపోకలు, భద్రతా ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నాం. ప్రతి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద తగి నంత పోలీసు బందోబస్తు, అవసరమైన సదుపాయాలు కల్పించాం అని తెలిపారు. సెంటర్ల వద్ద ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు సూచిం చారు. పోలింగ్ సిబ్బంది ప్రయాణం, సామాగ్రి, క్యూలైన్ నిర్వహణ వంటి అంశాలను అధికా రులు సక్రమంగా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో నరేందర్, ఆర్డీవో సురేష్, ఎంపీడీవో సురేష్, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు

**- స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు భద్రత ఏర్పాట్లు పూర్తి**

**- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని:**



మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ లో మొదటి విడత కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం మండలాల్లోని 95 గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఇందుకోసం 685 పోలింగ్ కేంద్రాలలో, 135 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట మండలాల్లో 81 గ్రామపంచాయతీలు, 514 పోలింగ్ కేంద్రా లలో,143 పోలింగ్ లొకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1712 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు 1174, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 538 ఉన్నాయని చెప్పారు. పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీసులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎక్కడ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు బందో బస్తు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలో గోదావరి బ్రిడ్జ్ , ఎక్లాస్ పూర్, దుబ్బపల్లి, గుంపుల, మంచిర్యాల జోన్ పరిధిలో పారేపల్లి ఎక్స్ రోడ్, తాండూర్ ఐబి,ఇందానపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్, గూడెం ,ఇందారం వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంత రం నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఎన్నికల కోడ్ అమలు చేయబడిన రోజు నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడు కేసుల్లో రూ.6,84,910 లక్షల నగదు సీజ్ చేయడం తో పాటు లిక్కర్ కు సంబంధించి 200 కేసులలో 1323 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందని దాని విలువ రూ.8,57,553 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధి లో 357 కేసుల్లో 781 మందిని బైండోవర్ చేయడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించిన వారిపై కేసులు పెట్టినట్లు తెలిపారు. గ్రామపం చాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇద్దరు డీసీపీలు , ఆరుగురు ఏసీపీ లు, 30 మంది సీఐలు, 95 మంది ఎస్ఐలు, 270 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, 520 మంది కానిస్టేబుళ్లు, 240 హోం గార్డ్స్, ఆర్మ్డ్ సిబ్బంది, క్యూఆర్టీ టీమ్స్, మిగతా సిబ్బంది మొత్తం 1600 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. ప్రజలు శాంతియు తంగా, ధైర్యంగా స్వేచ్ఛయుత వాతావరణం లో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# శాతవాహన కామర్స్ కళాశాలలో ఎత్నిక్ డే

**- మన ఆచార వ్యవహారాలు కాపాడుకోవాలి, ఉపకులపతి - సంస్కృతి సాంప్రదాయాలే మూల స్తంభాలు**

**05 సూర్య కరీంనగర్**



"ఎత్నిక్ డే" కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ వాణిజ్య, వ్యాపార కళాశాల ప్రతి సంవత్సరం నిర్వహించే ఒక సాంస్కృతిక కార్యక్రమం. దీనిని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ ముఖ్య అతిథిగా తన సతీమణితో సాంప్రదాయ దుస్తుల లో వచ్చి కృష్ణాష్టమి ప్రతీక అయిన ఉట్టి కొట్టి ప్రారంభించి మాట్లాడుతూ అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయాలను మరవకూడదని, జాతి గౌరవాన్ని పెంపొందించే ఆచారాలను ముందుకు తీసుకెళ్లాలని, తమ ఆచారాలకు సంబందించిన పండగలను జరుపు కొని జాతి ఐక్యతకు, భిన్నత్వంలో ఏకత్వం అనే భావనకు కట్టుబడి ఉండి దేశ సంస్కృతిని గౌరవించాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సంప్రదాయానికి ప్రతీకలైన వినాయక చవితి, దసరా, దీపావళి, క్రిస్మస్, రంజాన్, బతుకమ్మ, సంక్రాంతి మొదలైన పండగలను జరుపుకోవడం చాలా ఆనందకరమని ఈ సాంప్రదాయాలను ముందుకు తరాలకు తీసుకెళ్లాలని తెలియజేశారు. వాణిజ్య కళాశాల ప్రిన్సిపాల్, కార్యక్రమ అధ్యక్షులు డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ ఈ సాంప్ర దాయ దినోత్సవాన్ని జరుపుకో వటమే తమ కళాశాల ఆచారమని విద్యార్థులు ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహంగా ఈ ఎత్నిక్ డే ను జరుపు కుంటామని ఇది కళాశాల విద్యా సంవత్సరంలో భాగమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియం త్రణ అధికారి డా. డి సురేష్ కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్ రమాకాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సూరేపల్లి సుజాత, అధ్యాపకు లు డా.నజీముద్దీన్ మున్వర్, డా.పద్మావతి, డా.శ్రీవాణి,డా.కృష్ణ కుమార్, డా. తిరుపతి, డా. మనోజ్ కుమార్, డా.నరేష్, డా.పరశురాం, సావిత్రి, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థినులు ఉత్సాహంగా పట్టు చీరలు, ధోవతులు, కుర్తాలు, పైజామాలు వంటి సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని రక రకాల పిండి వంటలను పంచు కున్నారు.

# నీటి నిజాయితీగా బతికేటోళ్లం మీ రాజకీయాల్లోకి మమ్మల్ని లాగకండి

**సూర్య-గోదావరిఖని:**



నీతి నిజాయితీగా వ్యాపారం చేసు కుంటూ బతికే మమ్మల్ని అనవస రంగా రాజకీయాల్లోకి లాగొద్దని ఇక్కడి గొర్రెల, మేకల పెంపక సహకార సంఘం (రాజన్నల సంఘం) అధ్యక్షులు మెరుగు గట్టయ్య, కడియాల జంపయ్య, మొగిలి మల్లేష్, మెరుగు రాజేష్ కోరారు. ఈ మేరకు బుధవారం ఇక్కడ ప్రెస్ క్లబ్ లో వారు మీడియాతో మాట్లాడుతూ ఇటీవల అమెరికా నుంచి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డికి సంబంధించిన ఒక వీడియో తాము చూసామని, అందులో తాము ఎమ్మెల్యే కు డబ్బులు ఇస్తున్నట్లు చెప్పడాన్ని గర్హిస్తూ.. ఖండిస్తున్నట్లు తెలిపారు. 50 ఏళ్లుగా తమ కుటుంబా లు ఇక్కడ గొర్రెల, మేకల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్నామని, ఇప్పటివరకు తమను ఏ రాజకీయ నాయకులు ఇబ్బందులకు గురి చేయలేదని, కానీ అనవసరంగా హరీష్ రెడ్డి తన రాజకీయ పబ్బం కోసం మమ్మల్ని పావులుగా వాడుకోవడం సరికాదని అన్నారు. స్థానిక శాసనసభ్యు నికి మాకు మధ్యల గొడవ పెట్టే ఆలోచనలో హరీష్ రెడ్డి ఉన్నట్లు తెలుస్తోం దని, ఇది మంచిది కాదని, ప్రశాంత వాతావరణంలో ఉన్న రామగుండం నియోజకవర్గంలో లేనిపోని ఆరోపణలతో అలజడి సృష్టించాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. హరీష్ రెడ్డి తన రాజకీయ పబ్బం గడుపుకునేందుకు నీతి నిజాయితీగా బతికే మమ్మల్ని ఇబ్బందులకు గురి చేయవద్దని వారు సూచించారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం ప్రతినిధులు మెరుగు రాజమల్లు, మొగిలి రాజేష్, అమ్ము ఓదెలు, రాజయ్య, ఓంకార్, తిరుపతి, జక్కుల సమ్మయ్య, రాయమల్లు, ఎల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పైసావాలా సినిమాను ఆదరించండి

**సూర్య-గోదావరిఖని:**



పది రూపాయల పసుపు నోటుపై ఆద్యాంతం ఉత్కంఠ భరితంగా సాగే పైసావాలా సినిమాను ప్రజలు ఆదరించాలని ఆ సినిమా హీరో అద్విక్ కోరారు. ఈ మేరకు బుధవారం ఇతడి ప్రెస్ క్లబ్ లో ఆ సినిమా డైరెక్టర్ కె.నవీన్ తేజస్ తో కలిసి మాట్లాడారు. గోదావరిఖని ప్రాంతంలో పుట్టి పెరిగిన తాను సినిమా తీయాలని ఒక గొప్ప సంకల్పంతో సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టడం జరిగిందని చెప్పుకొచ్చారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందని, చిన్న బడ్జెట్ సినిమా అయినప్పటికీ ప్రేక్షకులను అలరించి రంజింపజేసే విధంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ ఈ సినిమాను థియేటర్ కు వెళ్లి చూడాలని, వాస్తవంగా ఈనెల 12న సినిమా రిలీజ్ కావడం జరుగుతుందని, కానీ థియేటర్ లలో 15 నుంచి సినిమా నడుస్తుందని చెప్పారు. గోదావరిఖని ప్రాంతం నుంచి సినిమా ప్రపంచంలోకి అడుగు పెట్టిన తనను ప్రజలు ఆశీర్వదించాలని అద్విక్ విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో హీరో తండ్రి ఉపేంద్ర చారి, తల్లి శోభారాణి, అమ్మమ్మ భారతమ్మ, సాయి, నరేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆ సినిమా పోస్టర్ ను హీరో, డైరెక్టర్ తో కలిసి గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గద్దం శ్యాం కుమార్, ఉపాధ్యక్షులు జీవన్ బాబు నిట్టూరి, జర్నలిస్టులు పూదరి కుమార్, మేజిక్ రాజా, గంట రవి, బొల్లం మధు బాబు ఆవిష్కరించారు.

# మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

**సూర్య, ఇల్లంతకుంట.**



జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కమిటీ ఆధ్వర్యంలో ఆసుపత్రి, అంగన్వాడీ కేంద్రాల్లో పండ్లు పంపిణీ చేశారు.జాతీయ చైర్మన్ మొహమ్మద్ అసిన్, రాష్ట్ర చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లోమండల అధ్యక్షులు కాసుపాక శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు దొడ్ల దేవేందర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి పినికాశి మనోహర్,సోషల్ మీడియా మండల ఇంచార్జ్ బ్రహ్మచారి,జాయింట్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ తొలి విడత పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

## - 5 మండలాలు 25 రూట్లుగా విభజన - 2250 మంది పోలింగ్ సిబ్బంది నియామకం - సంబంధిత బృందాలకు పోలింగ్ సామాగ్రి అందజేత - ఆర్డీవో రాధా బాయ్

**సూర్య, వేములవాడ**

గ్రామపంచాయితీ ఎన్నికల తొలి విడత పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆర్డీవో రాదాబాయి తెలిపారు. బుధవారం వేములవాడ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ సామగ్రిని సంబంధిత బృందాలకు అందజేసే తరలింపు చేపట్టినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాధా భాయ్ మాట్లాడుతూ ఐదు మండలాలను 25 రూట్లుగా విభజించి, మొత్తం 2250 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. సమస్యాత్మకంగా భావించిన పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయడంతో పాటు అదనపు భద్రతా సిబ్బందిని మోహరించినట్లు తెలిపారు. ఓటర్లు తప్పనిసరిగా ప్రభుత్వం గుర్తించిన 18 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.





**- పోలింగ్ స్టేషన్ వద్ద పటిష్టమైన బందోబస్తు...**

ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఏఎస్పీ చంద్రయ్య తెలిపారు. ఐదు మండలాల్లో జరగనున్న పోలింగ్‌లో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటర్లు భయపడి కాకుండా ధైర్యంగా ఓటు వేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా భద్రత కోసం ఏఎస్పీ 1,డీఎస్పీ 1,సీఐలు 13,ఎస్ఐలు 33,ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్లు 172,పోలీసులు 454,హోంగార్డులు 227 మొత్తం 902 మంది సిబ్బంది నియమించబడినట్లు ఎస్పీ చంద్రయ్య స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.



# అర్పపెల్లిలో సర్పంచ్ అభ్యర్థి కొండ ప్రభాకర్‌కు పెరుగుతున్న ఆదరణ

## - బ్యాట్ గుర్తు వైపు ఓటర్ల చూపు - గెలుపు ఖాయమంటున్న రాజకీయ విశ్లేషకులు

**సూర్య, సారంగాపూర్**

సారంగాపూర్ మండలం అర్పపెల్లి లో సర్పంచ్ అభ్యర్థి కొండ ప్రభాకర్‌కి రోజురోజుకు ఓటర్ల ఆదరణ పెరుగుతుందనే చర్చ గ్రామంలో జోరుగా సాగుతుంది. ఎల్లవేళలా గ్రామాన్ని అంటిపెట్టుకుని ఉంటూ ప్రజా సేవను తన బాధ్యతగా భావించి అందరి మన్ననలు పొందుతున్న కొండ ప్రభాకర్ గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అర్పపల్లి సర్పంచ్ స్థానం ఎస్సీ జనరల్ కు కేటాయించగా గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో ఉన్న ప్రభాకర్ కు బ్యాట్ గుర్తు కేటాయించారు.గతంలో తన భార్య కొండ శ్రీలత ప్రభాకర్ సర్పంచ్ గా పదవీకాలంలో గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు తీవ్ర కృషిచేసినట్లు గ్రామంలో చర్చ జరుగుతుంది. పల్లె దవాఖాన నిర్మాణం చేయుట, యువకుల కోసం గ్రంథాలయ నిర్మాణం చేయుట, మహిళా సంఘభవనం నిర్మాణం చేయుట, భోగ గంగారం ఇంటి నుండి పోచమ్మ గుడి వరకు సిసి రోడ్లు,వీధి దీపాల ఏర్పాటు, ముత్యాల ఆదిరెడ్డి ఇంటి నుండి బతుకమ్మ ఘాట్ వరకు సిసి రోడ్డు నిర్మాణం,ప్రధాన కూడల్ల వద్ద 5 హైమాస్ లైట్లు ఏర్పాటు, గ్రామంలో గొల్లవాడ ఐకేపీ సెంటర్ నుండి స్మశాన వాటిక వరకు సిసి రోడ్డు నిర్మాణం, పదవ వార్డులో అంగన్వాడి భవనం నిర్మాణం, ఇంటి స్థలం లేని నిజమైన పేదలకు ఇంటి స్థలం,ఇంటి నిర్మాణం చేయుటకు కృషి ,మామిళ్ల దగ్గర స్వాగతం ఏర్పాటు చేయుట, అంబేద్కర్ విగ్రహం నుండి గ్రామపంచాయతీ వరకు, రెడ్డి సంఘం బిల్డింగ్ నుండి మ్యాదరి శ్రీధర్ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం ,ఇవేకాక అవసరం ఉన్న చోట సీసీ రోడ్ల నిర్మాణం మురికి కాలువ నిర్మాణం చేస్తానని ఓటర్లకు వివరిస్తూ దూసుకుపోతున్నాడు.అలాగే హనుమాన్ టెంపుల్ పునర్నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు, చెరువు కట్ట దగ్గర గంగమ్మ గుడి కి రెండు లక్షల రూపాయలు, మార్కండేయ టెంపుల్ నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు, రామాలయం టెంపుల్ నిర్మాణానికి ఒక లక్ష రూపాయలు, మడేల య్య గుడికి స్థలమిచ్చి గుడి నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు, బ్రహ్మంగారి గుడికి రెండు లక్షల రూపాయలు, కొత్తదేవుల గుడి నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు, గ్రామంలో అనువైన చోట శివాజీ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని, గ్రామంలోని చర్చికి ఒక లక్ష రూపాయలు తన సొంతంగా ఇస్తానని వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్న కొండా ప్రభాకర్ సర్పంచ్ గెలవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇవ్వండి...

**- గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా**

**సూర్య, ఇల్లందకుంట**



గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు సేవ చేస్తానని బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బెల్లం హరీష్ అన్నారు. యువకుడైన బెల్లం హరీష్ సర్పంచ్ బరిలో పోటీ పడడంతో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. తనకు సర్పంచ్‌గా ఒక్క అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తానన్నారు. గ్రామంలో కొత్తగా నిర్మించే ఆంజనేయస్వామి దేవాలయానికి తనవంతు సహాయంగా 20 లక్షలు ఇచ్చే కమిట్మెంట్తో సర్పంచ్ బరిలో దిగినట్లు వినికిడి. ఏది ఏమైనా వివాద రహితుడుగా అందరి మన్ననలు పొందిన బెల్లం హరీష్ కు ఎన్నారై సపోర్ట్ పుష్కలంగా ఉన్నట్లు ప్రజలు చర్చించు కుంటున్నారు. మానవత్వానికి మారుపేరైన ఎన్నారై అండదండలతో రాచ పల్లిని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తాడనే ఆశాభావంతో రాచపల్లి గ్రామ ప్రజలు ఉన్నారు.

### ఎన్నికలు జరిగే తేదీల్లో కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి

**- అసిస్టెంట్ లేబర్ కమీషనర్ సురేంద్ర కుమార్**

**సూర్య, జగిత్యాల అర్బన్**

జిల్లాలో ఈ నెల 11న మొదటి విడత, 14 న రెండవ విడత, 17న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్నందున ఎన్నికలు జరిగే తేదీల్లో జిల్లా పరిధిలోని ఆయా వ్యాపార సంస్థల్లో పని చేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని జిల్లా అసిస్టెంట్ లేబర్ కమీషనర్ సురేంద్ర కుమార్ యాజమాన్యాలను బుధవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించే యజమానులపై దుకాణాలు, సంస్థల చట్టం 1988 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి

**- మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక-తిరుపతి రెడ్డి**

**సూర్య, వీణవంక**

గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలంటే అది ఒక బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, అందుకే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలోనే జరిగిన అభివృద్ధి తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇంత వరకు గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కనీసం గ్రామంలో వీధిలైట్లు, శానిటైజర్, క్లీనింగ్ జరగడం లేదని అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వంలో గ్రామాలు పచ్చదనంతో పల్లె ప్రకృతి వనాలు, గ్రామ పంచాయితీ భవనాలు, స్మశాన వాటికలతో పాటు మౌలిక వసతులు, అభివృద్ధి పనులు జరిగాయని, అందుచే స్థానిక ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభ్యర్థులు చింతలపూడి సంపత్ రెడ్డి, వరాల రమేష్, కొయ్యడ మల్లయ్య, కొయ్యడ రాకేష్, గాదె రాజమల్లు, వరాల తిరుపతి, పురంశెట్టి అంజలి, బుర్ర పద్మ, ఏడవ శ్రీరామ్ రెడ్డి, నిర్మల, గాజుల లక్ష్మి, కాంపల్లి లక్ష్మీతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆడ్ హక్ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌కి సన్మానం

**సూర్య, కరీంనగర్**



ఇరిగేషన్ శాఖ ఆడ్ హక్ కమిటీ రాష్ట్ర కన్వీనర్గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన సంగేం లక్ష్మణరావుని శాస్త్ర భజన మండలి తరఫున ఘన సన్మానం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమం మారుపాక రాజేష్ భరద్వాజ్ నివాసంలో అయ్యప్ప పూజ సందర్భంగా, చంద్రమౌళి గురుస్వామి ఆధ్వర్యంలో, విజయవంతంగా జరిగింది. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొని లక్ష్మణరావుకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్ గజవెల్లి బాలు గురుస్వామి ప్రసాద్ రెడ్డి బేతి మహేందర్ రెడ్డి గంగారెడ్డి గజవెల్లి రాజేంద్రప్రసాద్ కల్వకోట సుమంత్ జక్కం ప్రశాంత్ వెంకటేశ్వరరావు రమణారెడ్డి అంబరీష్ గౌడ్ మరియు అయ్యప్పలు పాల్గొన్నారు

# హెడ్ కానిస్టేబుల్ నివాళులర్పించిన సీపీ గౌష్ ఆలం

**సూర్య, కరీంనగర్**



సోమవారం గుండెపోటు తో మరణించిన కరీంనగర్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ ఎర్రోజు దేవేందర్(53) పార్థివ దేహానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ బుధవారనాడు నివాళులర్పించారు. కరీంనగర్లోని తీగలగుట్టపల్లిలోని దేవేందర్ నివాసానికి చేరుకున్న సీపీ గౌష్ ఆలం, పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, దేవేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి, కుమారులకు ధైర్యం చెప్పారు. కమీషనర్తో పాటు ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి, ఇన్స్పెక్టర్ కరీముల్లాఖాన్, ఆర్.ఐ. కిరణ్ కుమార్ లతో పాటు కమీషనరేట్కు చెందిన పలువురు పోలీస్ ఉన్నతాధికారులు కూడా నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# హుజురాబాద్ వాసి కార్తీక్ కు డాక్టరేట్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన నాసాని కార్తీక్ అస్సాం లోని ఎన్ఐటి సిల్చార్ నుండి డాక్టరేట్ లభించింది. కార్తీక్ ఆంధ్రప్రదేశ్ లోని ఆదిత్య యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తూ ఎన్ఐటి నుండి కాంప్రహెన్సివ్ డిజైన్ ఆఫ్ నానో స్కేల్ హెటిరో జంక్షన్ డ్యూయల్ గేట్ వర్టికల్ టిఎఫ్ఈటి అనలెటికల్ మోడలింగ్ సెన్సింగ్ ఫంక్షనాలిటీ, సర్క్యూట్ లెవెల్ ఇంటిగ్రేషన్ అనే అంశంపై డాక్టర్ బృంద బౌమిక్, డాక్టర్ పుష్ప దేవిల నేతృత్వంలో పరిశోధన చేయగా లభించింది. కాగా హుజురాబాద్ లో విద్యాభ్యాసం చేసిన అనంతరం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేశారు. కాగా కార్తీక్‌కు డాక్టరేట్ లభించడం పట్ల పలువురు విద్యాభిమానులు, స్నేహితులు అభినందించారు.

# పూడ్చిన వరద కాలువ పునరుద్ధరించాలి

**- ఇరిగేషన్ అధికారులకు రైతుల వినతి**

**సూర్య,వేములవాడ**



వేములవాడ పట్టణ ప్రాంతంలో గల చెక్కపల్లి రోడ్డు సర్వే నెంబరు 112 లో ప్రభుత్వ భూమి రోడ్డుకి పక్కనే ఉన్న వరద కాలువను సబ్ స్టేషన్ వారు వారి హద్దులు నిర్మించుకునే క్రమంలో పూడ్చి, కందకం వేస్తున్నారని సమీప రైతులు రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ ఇరిగేషన్ అధికారులకు తెలియజేశారు. దీంతో వరద నీరు అక్కడే నిల్వ వుండి పంట పొలాలకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉందని తెలిపారు. భూమి పరిధి దాటి వరద కాలువలోకి చొచ్చుకొని నిర్మాణం చేపడుతున్నారని, ఆ సబ్ స్టేషన్ కు వెళ్ళే కల్వర్టు ధ్వంసం చేశారని తెలిపారు. కల్వర్టులో పూర్తిగా చెత్త, మట్టితో నింపారని, దీనివల్ల వాహనదారులకు, స్థానికులకు వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఇట్టి నిర్మాణం పరిశీలించి, వరద కాలువ పునరుద్దరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మహేష్, ప్రవీణ్ కుమార్ లు ఉన్నారు.

# అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటించాలి

**- ఏంసిసి నరేందర్**

**సూర్య, హుజురాబాద్**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ఎన్నికల సంఘం రూపొందించిన నియమ, నిబంధనలు తప్పని సరిగా పాటించాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి, తహశీల్దార్ జక్కుల నరేందర్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమ, నిబంధనలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం రూపొందించిన నియమ, నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా అధికారులు నిర్వహించడానికి పోటీ చేసే అభ్యర్థులు పాటించాలని, నిబంధనల్లో అతిక్ర మించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రచార విషయంలో, ర్యాలీల విషయంలో తప్పనిసరిగా ముందస్తు



అనుమతులు తీసుకోవాలని అన్నారు. ప్రచార ఖర్చులు కూడా ఎన్నికల సంఘం రూపొందించిన ప్రకారం వార్డు సభ్యుల 30,000, సర్పంచ్ అభ్యర్థులు 1,50,000 కంటే మించరాదని అన్నారు. ఎన్నికల సమయంలో సైతం ఓటర్లను పోలింగ్ బూత్ వరకు తీసుకురావడానికి ఎలాంటి వాహన సౌకర్యం కల్పించడం నేరమని అన్నారు. ఓటర్లు తమ సొంత ఖర్చు పైనే పోలింగ్ బూత్ కు రావాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజయం పొందిన వారు విజయోత్సవ ర్యాలీ చేయడానికి అనుమతి లేదని, ముందస్తు అనుమతి తీసుకున్న వారికి మాత్రమే మరుసటి రోజు విజయోత్సవ ర్యాలీ చేసుకోవాలని అన్నారు. టౌన్ సిఐ టి.కరుణాకర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 144వ సెక్షన్ అమలులో ఉందని, ర్యాలీలు సమావేశాలు ముందస్తు అనుమతి లేకుండా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రచార సమయంలో నలుగురి కన్నా ఎక్కువ ఉండరాదని అన్నారు. శిక్షకుడు టి. మాధవ రావు మాట్లాడుతూ అభ్యర్థులు ఎన్నికల కోసం ఖర్చులు తప్పనిసరిగా బిల్లులు ఉండాలని, ఎప్పటికప్పుడు అధికారులకు సమర్పిస్తూ ఉండాలని అన్నారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎన్నికల ఖర్చుల వివరాలను అధికారులకు సమర్పించి వారి వద్ద నుండి సర్టిఫికెట్ తీసుకోవాలని, లేని వారికి మరో ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సహాయ అధికారిని, ఎంపిడివో తూర్పాటి సునీత, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సుస్మితా రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

**సూర్య కరీంనగర్ టౌన్**



హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో అంతర్జాతీయ అవినీతి నిర్మూల దినోత్సవంలో భాగంగా "అవినీతి నిర్మూలనలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి ఏ రూపంలో ఉన్నా కూడా దానిని ప్రశ్నించాల్సిన మరియు నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉన్నదని తెలిపారు. అలాగే విద్యార్థులందరికీ ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోటీలలో గెలుపొందినటువంటి విద్యార్థులందరికీ బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు దనపురి సాగర్, తిరుపతి, పాఠశాల ప్రధానాచార్యులు రాజమౌళి ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రమేషన్న కానుక... ఆ ఊరికి వాటర్ ప్లాంట్

**- బీఆర్ఎస్ సర్పంచ్ గెలిచిన గ్రామాలకే ఛాన్స్**

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచిగా గెలిపిస్తే ఆ గ్రామానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కానుకను ప్రకటించాడు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచిగా గెలిపిస్తే ఆ గ్రామానికి విరాళంగా 500 లీటర్ల మినరల్ వాటర్ ప్లాంట్ ను తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని రావుల రమేష్ తెలిపారు. మండలంలోని 23 గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎక్కడ గెలిచిన ఆ ఊరి ప్రజలకు తాను కానుకగా అందిస్తానని రావుల రమేష్ స్పష్టం చేశారు. గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను సర్పంచ్గా గెలిపిస్తే రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీకి ఇతర కమిటీలకు చైర్మన్గా సర్పంచ్ అతనే ఉంటాడని కాంగ్రెస్ నాయకులకే కాకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని రమేష్ తెలిపారు. గతం లో రమేష్ అన్న కానుక పేరిట ఆడపిల్ల పుడితే 110 మంది ఆడ పిల్లలకు రూ.5వేలు ఫిక్స్ డిపాజిట్, గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు.

## హుజురాబాద్‌లో 81 మంది సర్పంచుల పోటీ

**- 30 మంది వార్డు సభ్యుల ఏకగ్రీవం**

**సూర్య, హుజురాబాద్**

ఈ నెల 17న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో హుజురాబాద్ మండలంలోని 20 గ్రామాల్లో 81 మంది అభ్యర్థులు సర్పంచ్‌గా పోటీపడుతున్నారు. 30 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం కాగా మిగతా వార్డుల్లో 460 మంది పోటీలో ఉండి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. హుజురాబాద్ మండలంలో 20 గ్రామాలు ఉండగా మంగళవారం ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీల్లో 81 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచారు. మండలంలో ద్విముఖ పోటీ సిర్సపల్లి, జూపాక, రంగాపూర్, తుమ్మనపల్లి, కనుకుల గిద్దె గ్రామాల్లో ఉండగా, త్రిముఖ పోటీ బొత్తలపల్లి, పోతిరెడ్డి పేట, రాజపల్లి గ్రామాలు ఉన్నాయి. నలుగురు పోటీ పడుతున్న గ్రామాలు కాట్రపల్లి, మాందాడి పల్లి, శాలపల్లి-ఇందిరానగర్, వెంకట్రావు పల్లి, ఐదుగురు పోటీ చేస్తున్న గ్రామాలు అంబేద్కర్ నగర్, చిన్న పాపాయ్య పల్లి, కందుగుల, పెద్ద పాపయ్యపల్లి, రాంపూర్, చెల్పూర్, ధర్మరాజు పల్లిలో ఆరుగురు, అత్యధికంగా సింగాపూర్‌లో 9 మంది పోటీ పడుతున్నారు. వీరి భవిష్యత్తు ఈ నెల 17న తేలనుంది.

## మల్లన్నపల్లి సర్పంచ్ రేస్ ముందంజలో పంతాటి నర్సమ్మ

**- ప్రజల ఆశీస్సులే కొండంత అండ - గ్రామ అభివృద్ధే లక్ష్యంగా బరిలోకి**

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ రేస్ ముందంజలో బిజెపి బలపరిచిన అభ్యర్థి పంతాటి నర్సమ్మ దూసుకుపోతున్నారు. మంచితనం, కష్టపడే తత్వం ఉన్న నర్సమ్మ చిన్న తనం నుండి మల్లన్నపల్లి గ్రామంలోనే ఉంటూ ఎన్నో కష్టనష్టాలను చూశారు. నర్సమ్మకు పల్లె అవ సరాలు తెలుసు.రాచపల్లి నుండి విడిపోయి మల్లన్నపల్లి స్వతంత్ర గ్రామ పంచాయతీగా ఏర్పడినప్పటికీ ఇంకా అభివృద్ధికి నోచుకోలేదని, గ్రామాన్ని సమస్యలు పట్టిపీడిస్తున్నాయని,తనకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని నర్సమ్మ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా కొత్త దనాన్ని కోరుకుంటున్నారని, కేవలం పల్లె అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. పల్లె ప్రజలు కూడా పంతాటి నర్సమ్మ కు ఈసారి అవకాశం ఇచ్చి తమ మద్దతును తెలియజేసే ఆలోచనలో ఉన్నట్లు వినికిడి.ఇలాంటి పరిస్థితే ఉంటే మల్లన్నపల్లి గ్రామంలో సర్పంచ్గా పంతాటి నర్సమ్మ విజ యం పక్కా అని గ్రామ ప్రజలు అంటున్నారు.

## కరీంనగర్ పట్టణ సమస్యలపై కమిషనర్ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ను కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పట్టణ సమస్యలను వివరించారు. సీఎం అస్యూరెన్స్ కింద ప్రారంభించిన రహదారి, డ్రైనేజ్ పనులు అర్ధాంతరంగా నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వెంటనే పూర్తి చేయాలని కోరారు. వీధి దీపాల సమస్య, డబుల్ బెడ్ రూమ్ లిస్టులు, రేకుర్తి-బొమ్మకల్ డి-94 కాలువ సిల్ట్ తొలగింపు, డంప్యార్డ్ సమస్యలపై కూడా సమగ్రంగా చర్చించారు. ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. అంజన్ కుమార్తో పాటు బుచ్చిరెడ్డి, సరిల్ల ప్రసాద్, పలిశెట్టి భూమయ్య, రామ్ రెడ్డి, మడుపు మోహన్, వీర దేవేందర్ పటేల్ పాల్గొన్నారు.

## తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**- బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్న గౌడ సంఘం నాయకులు**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బుర్ర కళ్యాణ్ గౌడ్ అనే గీత కార్మికుడు తన వృత్తిలో భాగంగా బుధవారం సాయంత్రం తాడిచెట్టు ఎక్కి కల్లు దించుకొని దిగి వస్తుండగా ప్రమాద వశాత్తు మోకుజారి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.తీవ్ర గాయాలతో ఇబ్బందులు పడుతున్న కళ్యాణ్ ను అక్కడే ఉన్న తోటి గీత కార్మికులు గమనించి హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గౌడ సంఘం జిల్లా నాయకులు మార్క రాజ్ కుమార్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్,గుడాల సంపత్,గుడాల కుమార్ స్వామి,బుర్ర రవి,బుర్ర సదానందం,నారగోని శ్రీనివాస్, పైడిపల్లి కుమార్,గుడాల కుమారస్వామిలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## బుంగపడ్డ చెరువును పరిశీలించిన ఇరిగేషన్ జిల్లా అధికారులు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి పెద్ద చెరువు మత్తడికి బుంగపడిన ప్రాంతాన్ని బుధవారం ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. ఇటీవల రెడ్డిపల్లి పెద్ద చెరువు మత్తడి వద్ద బుంగపడి నీరు వృథాగా పోతుండటమేగాక, మత్తడి కూలిపోయే ప్రమాదం ఉండడంతో ఇరిగేషన్ ఎస్ఈ రమేష్, ఈఈ రాం ప్రసాద్, డిఈఈ మమత, ఏఈ నవ్యలు బుంగపడిన మత్తడి ప్రాంతాన్ని పరిశీలించారు. మత్తడి మరమ్మత్తులకు గాను నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించనున్నట్లు అధికారులు తెలిపారు.

## సాయి చారి మృతిపై దుష్ప్రచారాలను ఆపాలి

**- టీఆర్పీ పార్టీ ఫిర్యాదు**

**సూర్య కరీంనగర్**



బీసీ యువకుడు సాయి ఈశ్వర్ చారి మృతిని రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబ్ చానళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని టీఆర్పీ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో 2 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ, అగ్రవర్ణాలకు తోడు నిలిచి కొంత మంది సోషల్ మీడియా ఛానళ్లలో తీన్మార్ మల్లన్నపై అసత్య ప్రచారాలు జరుగుతున్నాయన్నారు. ఇటువంటి దుష్ప్రచారాలు సాయి చారి కుటుంబానికి, బీసీ ఉద్యమానికి నష్టం కలిగిస్తున్నాయని ఆక్షేపించారు. బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకొని ఆ చానళ్లను బ్యాన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా, టౌన్ నేతలు అరుణ, వాజిత్, అంకుష్, అర్షత్ బిన్ అలీ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్ మృతికి ఎమ్మెల్యే, సుడా చైర్మన్ సంతాపం

**సూర్య కరీంనగర్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎంఏ సమద్ నవాబు హఠాన్మరణంపై మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవా రం కరీంనగర్‌లోని నవాబు నివా సానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. పార్టీ నాయకులందరితో సమద్ నవాబుకు సన్నిహిత సంబంధాలు ఉన్నా యని, కాంగ్రెస్ పార్టీకి, ముస్లిం సామాజికవర్గానికి ఆయన అందించిన సేవలను మరువలేనివని ఎమ్మెల్యే కవ్వంపల్లి కొనియాడారు. నవాబ్ మరణంపై ఆయన తీవ్ర సంతాపం తెలిపారు.



# రంగపేటలో సర్పంచ్ అభ్యర్థి ఎదుల శేఖర్ కి పెరుగుతున్న ఆదరణ

## - కొత్త నాయకత్వాన్ని కోరుతున్న ప్రజలు - ఉంగరం గుర్తు వైపు ఓటర్ల చూపు

## - గెలుపు ఖాయమంటున్న రాజకీయ విశ్లేషకులు

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలం రంగపేట సర్పంచ్ అభ్యర్థి ఎదుల శేఖర్ కు రోజురోజుకు ఆదరణ పెరుగుతుంది. వాడవాడలా ప్రచారానికి వెళుతున్న ఎదుల శేఖర్ కు ఓటర్లు నిరాజనం పలుకుతున్నారని స్థానికంగా చర్చ కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఎదుల శేఖర్ కు కేటాయించిన ఉంగరం గుర్తు వైపు ఓటర్లు ఆకర్షితులవుతున్నారు. గ్రామానికి చెందిన ఎదుల శేఖర్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి కొద్ది సంవత్సరాల క్రితం స్వగ్రామానికి వచ్చి గ్రామంలో 7 సంవత్సరాలుగా పాలన కుంటు పడి అభివృద్ధికి నోచుకొని రంగపేట గ్రామాన్ని చూసి చలించిపోయి ఈ సారి సర్పంచ్ స్థానానికి రిజర్వేషన్ అనుకూలించి బి సి జనరల్ కు కేటాయించడంతో గ్రామ అభివృద్ధి కోసం తానే స్వయంగా సర్పంచ్ అభ్యర్తిగా బరిలో నిలిచాడు.తాను సర్పంచ్ గా గెలిస్తే గ్రామాన్ని విశేష అభివృద్ధి చేయడానికి కృషి చేయడమే కాకుండా గ్రామంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మృతుల కుటుంబానికి తన స్వంత డబ్బులు రూ 3000 తక్షణ సాయం కింద అందజేస్తా అని ఓటర్లకు భరోసా ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. అంతే కాకుండా బస్ స్టాండ్ నుండి ఆలూరు కేనాల్ వరకు తారు రోడ్డు, గ్రామంలో డ్రైనేజీలు, సిసి రోడ్లు, ఎల్లమ్మ గుడి వద్ద హైమాస్ లైట్ల ఏర్పాటు, డబుల్ బెడ్ రూం నుండి యాదవ కాలనీ వరకు డ్రైనేజీ నిర్మాణం చేస్తానని ఓటర్లకు హామీ ఇస్తూ వారిని ఆకర్షిస్తున్నారు. ఎస్సి కాలనీ, చర్చ్, జంగిలి భూమయ్య ఇంటి వద్ద హైమాస్ లైట్లు ఏర్పాటు, రాముల కుంట నుండి యాదవ కాలనీ వరకు విద్యుత్ స్థంబాలు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి




ఎల్లమ్మ గుడి వరకు వీధి దీపాలు, సిసి రోడ్లు, ఎల్లమ్మ గుడి వద్ద నీటి వసతి, బతుకమ్మ కుంట నుండి తుమ్మల కుంట చెరువు వరకు వీధి దీపాలు ఏర్పాటు చేస్తా అని ఓటర్లకు వివరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా అని, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఏర్పాటు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు కృషి చేస్తానని ఓటర్లకు వివరిస్తూ ఆకట్టుకుంటున్నారు. నూతనంగా రాజకీయ రంగ ప్రవేశం చేసి నిరంతరం గ్రామ అభివృద్దే ధ్యేయంగా పరితపించే ఎదుల శేఖర్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండగా ఓటర్లు బ్రహ్మ రథం పలుకుతున్నారు. గ్రామంలో ఎదుల శేఖర్ కు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తే సర్పంచ్ గా గెలవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గుర్తుల కేటాయింపులో గందరగోళం

## - అయోమయంలో అభ్యర్థులు

**సూర్య, హుజూరాబాద్.**

ఈనెల 17న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తులు కేటాయించాల్సిన అధికారులు చేసిన తప్పిదం తో గందరగోళం ఏర్పడింది. హుజురాబాద్ డివిజన్లో మూడవ విడత ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఉపసం హరణ ఈ నెల 9న ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణ మధ్యాహ్నం 3 గంటలకు పూర్తి కావడంతో మిగిలిన అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారి ప్రకటించి వారికి గుర్తులు ఎన్నికల సంఘం రూపొందించిన నిబంధనల ప్రకారం కేటాయించాలి. హుజురాబాద్ మండలంలోని 20 గ్రామాలను ఆరు క్లస్టర్లుగా విభజించి ఒక్కొక్క క్లస్టర్ కు రిటర్నింగ్ అధికారులను నియమించారు. సిర్సపల్లి క్లస్టర్ లో సిర్సపల్లి, పోతిరెడ్డిపేట, వెంకట్రావుపల్లి, రంగాపూర్ గ్రామాలు ఉన్నాయి. నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ ఈ క్లస్టర్ లోనే జరుగుతాయి. కాగా మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ పూర్తికాగానే రిటర్నింగ్ అధికారి సర్పంచి, వార్డు సభ్యులకు గుర్తులను కేటాయించి వారికి ఫామ్ ..9 ద్వారా అందజేశారు. దాంతో పోటీ చేసే అభ్యర్థులు తమకు కేటాయించిన గుర్తులతో పోస్టర్లు , కరపత్రాలు, స్టిక్కర్లు ప్రింట్ చేయించి ప్రచారం ప్రారంభించుకున్నారు. కాగా రాత్రి 11 గంటల సమయంలో అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి నుండి మీ గుర్తు మారింది . మీకు మరో గుర్తు కేటాయించాము అంటూ సమాచారం పంపించారు. మారిన గుర్తుతో ఫార్మ్.. 9 పంపించి మార్చుకోమని సూచన చేశారు. వెంకట్రావుపల్లి సర్పంచ్ అభ్యర్థి కన్నెబోయిన విజయేందర్ కు మొదట ఫుట్బాల్ గుర్తు కేటాయించారు. తరువాత ఉంగరం గుర్తు కేటాయించారు. రంగాపూర్ గ్రామ ఏడో వార్డు లో ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తుండగా వారికి మొదట



ఫారం - IX

(14వ నియమాన్ని చూడండి)

పోటీచేస్తున్న అభ్యర్థుల జాబితా

* సర్పంచ్/ వార్డు సభ్యుడు............ వ వార్డు....వెంకట్రావుపల్లి............ గ్రామ పంచాయతీ/ మెంబరు, ..........................ప్రాదేశిక నియోజక వర్గం...................... మండల ప్రజా పరిషత్/ జిల్లా ప్రజా పరిషత్తుకు జరుగు ఎన్నిక.

| వరుస సంఖ్య | పోటీ చేయు అభ్యర్థి పేరు | అభ్యర్థి చిరునామా | ** పార్టీ అనుబంధం ఏదేని ఉన్నట్లయితే ఆ పార్టీ వివరాలు | అభ్యర్థికి కేటాయించిన ఎన్నికల గుర్తు |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1 | కన్నెబోయిన విజేందర్ | వెంకట్రావుపల్లి | — | ఉంగరం |
| 2 | పత్తి అనిత | వెంకట్రావుపల్లి | — | కత్తెర |
| 3 | మర్రి రవీందర్ | వెంకట్రావుపల్లి | — | బ్యాట్ |
| 4 | ముష్ఠమల్ల లక్ష్మి | వెంకట్రావుపల్లి | — | ఫుట్‌బాల్ |
| 5 | | | | |
| 6 | | | | |
| 7 | | | | |
| 8 | | | | |
| మొ. | | | | |

స్థలం :

తేదీ :

రిటర్నింగ్ అధికారి సంతకం - I
Cluster : Sirsapalli,
Mdl: Huzurabad.

* వర్తించని వాటిని కొట్టివేయండి.

** మండల ప్రజా పరిషత్/ జిల్లా ప్రజా పరిషత్ సభ్యులకు జరిగే ఎన్నికకు మాత్రమే వర్తించును.

గమనిక:


1. సభ్యుడు/ మండల ప్రజా పరిషత్/ జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికల జాబితాలో అభ్యర్థుల పేర్లు ఈ క్రింద తెలిపిన వర్గాలుగా విభజించి చూపవలెను.
   (a) గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులు( జాతీయ/ రాష్ట్ర పార్టీలు)











ఫారం - IX

ఒక గుర్తులు తర్వాత మరొక గుర్తులు కేటాయించారు. ఇలా క్లస్టర్ లో అనేకమందికి గుర్తుల కేటాయింపులో అధికారులు మార్పులు చేశారు. దీంతో అప్పటివరకు తమకు కేటాయించిన గుర్తుతో ప్రచారం నిర్వహించుకున్న అభ్యర్థులు అయోమయం లో పడ్డారు.. అప్పటివరకు తాము ప్రచారం చేసిన గుర్తు బదులు మరొక గుర్తు రావడంతో పాత గుర్తు తో ప్రింట్ చేయించిన వాటిని పక్కన పెట్టి తిరిగి మరొకసారి కేటాయించిన గుర్తుతో ప్రచారం మొదలుపెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో రెండుసార్లు ఒకే అభ్యర్థి తమ గుర్తులు వేరువేరుగా చెబితే తమకు ఓట్లు ఎలా పడతాయి .? తాము మొదట ప్రచారం చేసిన గుర్తుల కే వారు ఓటు వేస్తే మా పరిస్థితి ఏం కావాలి అని..? ఆవేదన చెందుతున్నారు. సిర్సపల్లి క్లస్టర్ లోని నాలుగు గ్రామాలలో ఉన్న సర్పంచి, పలు వార్డులకు చెందిన వార్డు సభ్యులకు ఇదే విధంగా జరగడంతో వారంతా బుధవారం హుజురాబాద్ లో జరిగిన ఎన్నికల అవగాహన సదస్సులో అధికారులకు మొరపెట్టుకున్నారు. కొంతమంది తమకు ఎవరు సమాధానం చెబుతారని అధికారులను ప్రశ్నించారు. ఇది ఆర్ వో కు సంబంధించిన విషయం తమకు తెలియదని వారు సమాధానం చెప్పారు. ఎన్నికల విధులను నిర్వహించే అధికారులు ఎన్నికల నియమ నిబంధనలు తూచా తప్పకుండా అమలు జరపాలి...కానీ నాలుగు గ్రామాలకు సంబంధించిన పలువురికి ఇలా గుర్తుల కేటాయింపు తప్పు చేయడం ఎంతవరకు సమంజసం అని పలువురు అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై సూర్య జిల్లా సహాయ ఎన్నికల అధికారి తూర్పాటి సునీతను అడగగా.. గుర్తుల కేటాయింపు విషయంలో ఆర్వో పొరపాటు చేశాడని , తాము గుర్తించి తర్వాత సరి చేశామని అన్నారు. ఎన్నికల విధుల విషయంలో రిటర్నింగ్ అధికారి అజాగ్రత్తగా ఉండడం పట్ల పలువురు అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తమకు కలిగిన అసౌకర్యం, అయోమయం ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తున్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## - పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 11, 2025న జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం తెలిపారు. ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.మొదటి విడత మండలాలు (5): గంగాధర, చొప్పదండి, రామడుగు, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్.గ్రామ పంచాయతీలు: 92,మొత్తం పోలింగ్ కేంద్రాలు: 866లలో జరగనుంది. గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సు్ను కేటాయించారు. ఈ ఫోర్స్లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్తో సిద్ధంగా ఉంటారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (%దీచీూా%) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 782 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 19 ఇన్స్పెక్టర్లు, 40 ఎస్సైలు, 34 హెడ్ కానిస్టేబుల్స్, 392 కానిస్టేబుళ్ళు, 47 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 144 హోంగార్డ్స్ మరియు 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులు ఉన్నారు.సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సును రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత డెంటల్ చికిత్స అందించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - MCK కార్మికులకు ప్రత్యేక దంత వైద్య క్యాంపు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లకు ప్రత్యేక దంత వైద్య క్యాంపుల ద్వారా దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ దంత వైద్యుల బృందాన్ని ఆదేశించారు.కరీంనగర్ కళాభారతిలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు ఏర్పాటుచేసిన ప్రత్యేక దంత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక క్యాంపుల ద్వారా ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.దంత సమస్యలు ఎక్కువగా ఉన్న వారిని వైద్యులు గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తదుపరి చికిత్స ఉచితంగా అందజేస్తారని తెలిపారు. మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.దంత వైద్య బృందంతో మాట్లాడి క్యాంపుల నిర్వహణ, తదుపరి అందజేయాల్సిన వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్ఎంఓ నవీనా, ప్రభుత్వ దంత వైద్య అధికారులు రవి ప్రవీణ్ రెడ్డి, రణదీప్, ప్రవీణ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.



# సామాజిక అంశాలపై రేవంత్ రెడ్డి ప్రకాశిస్తున్నారు

## - భవిష్యత్ తరాలకు బాటలు వేసే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలిచిపోతారు
## - సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని సిపిఐ మండల కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి విలేకరుల సమావేశంలో వైద్యం ఉపాధి అవకాశాలపై దూరదృష్టితో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజన్ ఉందని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తుందని,రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ మొదటి నుంచి పోరాడుతుందని, సమగ్ర అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలోని వనరులన్నింటినీ ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని వాటిని ప్రజల కోసం ఉపయోగించాల్సిన అవసరం ఉందని, తెలంగాణలో మొదటి నుంచి భూ సమస్య ఉన్నదని పేర్కొన్నారు.రైజింగ్ తెలంగాణ 2047 గ్లోబల్ సమ్మిట్ లో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విషయాలను పొందుపరిచారని, జల్ జంగల్ జమీన్ కొమరం భీం ప్రస్తావన చేయడం, భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఆ పోరాటంలో వేలాదిమంది అమరత్వం పొందారని ఆయన మాటల్లో చెప్పడం గత పరిపాలకులలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఇలా మాట్లాడలేదని, సామాజిక అంశాలపై ఆయన లోతుగా అధ్యయనం చేశారని, విద్య వైద్యంపై సంపూర్ణ అవగాహన కలిగి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలిచేందుకు గ్లోబల్ సమ్మిట్ ఉండాలని ముందు చూపుతో వ్యవహరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నా మన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం మూలం గా కేంద్రం నుండి రావాల్సిన నిధులు విడుదల కాలేదని,దాదాపుగా 4 వేల కోట్ల రూపాయలు కేంద్రం నుండి రావాలని,వాటిని తెప్పించు కోవలసిన అవసరం ఉందని,కొంత ఆలస్యంగా నైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుందని,ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఐ బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని,73 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేసి గ్రామసీమల అభివృద్ధి కి కృషి చేయాల్సిన అవసరం ఉందని వెంకటరెడ్డి అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,గూడెం లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తెరాల సత్యనారాయణ, మండల నాయకులు అనువోజు జనార్ధన్,అల్లేపు జంపయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు రాకం అంజవ్వ,చేకతవ్వ, సౌందర్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ సోషల్ సర్వీస్ అండ్ సైకాలజిస్ట్ అవార్డ్‌ను స్వీకరించిన పున్నంచందర్

**సూర్య సిరిసిల్ల టౌన్**




ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్తులో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత 15 సంవత్సరాలుగా సైకాలజిస్ట్ గా ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్ కనుకుంట్లకు బెస్ట్ సోషల్ సర్వీస్ అండ్ సైకాలజిస్ట్ అవార్డ్ ను స్వీకరించారు.వీరితోపాటు అల్వాల ఈశ్వర్,గడ్డం దినకర్ లకు ఉత్తమ సామాజిక సేవ అవార్డులు అందుకున్నారు.ఈ కార్య క్రమానికి అతిథులుగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు కొప్పు ల విజయ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ హనుమా గౌడ్‌లు హాజరై మాట్లాడుతూ మానవ హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కౌన్సెల్ కన్వీనర్ గాజుల వేణు కుమార్,రాష్ట్ర విమెన్ వింగ్ డైరెక్టర్ గజ్జెల కరుణలు అవార్డుదారులకు అభినందనలు తెలియజేశారు.

## ప్రతి పౌరుడికి మౌలిక హక్కులను కలిగి ఉండాలి

**- చైర్మన్ గుజ్జె శివరామ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బి అండ్ జి హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గుజ్జ శివరాం ఆధ్వర్యం లో సమాజంలో ప్రతి పౌరుడికి మానవ హక్కులు, అవినీతి నిరోధక చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని,హక్కుల ఉల్లంఘన పై ప్రజలు నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు.అవినీతిని ఎదుర్కొనేందుకు సంఘం నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు కరంపూరి సాయన్న,రాచకొండ మహేష్, చెట్టిపల్లి కృష్ణ,సజ్జనం శ్యామ్ సుందర్,ఆనంతుల రాజు, గుగ్గిళ్ల అనిల్ కుమార్ రాపెల్లి రాజు,కోడం బాలకిషన్ లు పాల్గొని వారి అభిప్రాయాలను తెలియజేశారు.




## రోడ్డు కోసం ధర్నాకు దిగిన రైతులు

**-మేఘన వెంచర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**సూర్య మెట్పల్లి**



రైతుల పంట పొలాలకు వెళ్లే దారిని కొందరు ఆక్రమించి, కబ్జా చేసి ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారని, తమ పంట పొలాలకు వెళ్లేందుకు రోడ్డు ఇవ్వాలని రైతులు పట్టణ శివారులో వెల్లుల్ల రోడ్డు పై ధర్నా నిర్వహించారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని వెల్లుల్ల రోడ్ లో గల మల్లెతోటలో సుమారు మూడు వందల రైతు కుటుంబాలకు సంబంధించిన పంట పొలాలు ఉన్నాయని పంట పొలాలకు వెళ్లేందుకు ఉన్న రోడ్ ను ఆక్రమించి 1094 సర్వేనంబర్ లో మేఘన రియల్ ఎస్టేట్ పేరుతో వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయిస్తున్నారని ఆ వెంచర్ నిబంధనలకు విరుద్ధంగా ఉండడమే కాకుండా ఎస్సారెస్పీ డి 32 కాలువ కబ్జా కు గురైందని దానిపై చర్యలు తీసుకోవాలని, ఎస్సారెస్పీ అధికారులకు, వెంచర్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నదని మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎస్సారెస్పీ కాలువ కబ్జా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వెంచర్ ఏర్పాటు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకొని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వెంచర్ ఏర్పాటు చేసిన స్థలం నుండి 40 ఫీట్ల రోడ్ లేదా నిరుపయోగంగా ఉన్న ఎస్సారెస్పీ డి 32 కాలువ నుండి రోడ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారుల ను రైతులు డిమాండ్ చేశారు.

## పార్వతిపురం వసతి గృహంలో నాగుపాము ప్రత్యక్షం

**- చాకచక్యంగా పట్టుకున్న స్నేక్ క్యాచర్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన పార్వతి పురం వసతి గృహంలో బుధవారం ఉదయం నాగుపాము ప్రత్యక్షం కావడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. అధికారులు వెంటనే స్నేక్ క్యాచర్ జగదీష్ను సంప్రదించారు. అక్కడికి చేరుకున్న స్నేక్యాచర్ చాకచక్యంగా పామును గోనెసంచిలో బంధించి, ఊరు బయట నిర్మానుష ప్రాంతాల్లో సురక్షితంగా వదిలిపెట్టాడు. గతంలో కూడా దేవాలయ ప్రాంగణం, వసతి గదులు, సెకండ్ బైపాస్ ప్రాంతాల్లో కొండచిలువలు, నాగుపాములు సంచరించిన అనేక సందర్భాలలో స్నేక్ క్యాచర్ జగదీష్ చాక చక్యంగా పట్టుకున్నాడు. తరచూ పాములు సంచరిస్తున్నాయని, శాశ్వత స్నేక్ క్యాచర్ ను నియమించాలని భక్తులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ నాయకుడు సమద్ నవాబ్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలు కుటుంబాలను మంత్రి శ్రీధర్ బాబు,మాజీ మంత్రి జీవన్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జిల్లా వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ సమద్ నవాబ్ హైదరాబాద్లో చికిత్స పొందుతూ మృతి చెందారు.సమద్ నవాబ్ అంత్యక్రియల్లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సమద్ నవాబ్ చేసిన సేవలను కొనియాడారు.. కరీంనగర్ లోని మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ తండ్రి మెండి శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ మహిళా నేత అవాలా సరోజమ్మ ఇటీవల మరణించగా ఆమె కుటుంబ సభ్యులను శ్రీధర్ బాబు పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా శ్రీ సిద్ధి-బుద్ధి సమేత రత్నగర్భ గణపతి కళ్యాణోత్సవం

**సూర్య, వీణవంక**



శ్రీ పాదుకా పీఠం ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వీణవంక మండలం నర్సింగా పూర్‌లో బుధవారం శ్రీ సిద్ధి-బుద్ధి సమేత రత్నగర్భ గణపతి కళ్యాణోత్సవం అత్యంత వైభోగంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, సాంప్రదాయబద్ధంగా కళ్యాణోత్సవ వేడుకలు జరిగాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో మహిళలు, అయ్యప్ప స్వాములతో పాటు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కళ్యాణోత్సవం అనంతరం ఆలయం ఆధ్వర్యంలో భక్తులందరికి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వేళ ఉత్సవ విగ్రహాలను గ్రామ పుర వీధుల గుండా అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రకు భక్తులు బ్రహ్మరథం పట్టారు.

## ఏపిపి రాత పరీక్షను వాయిదా వేయాలి

**సూర్య, హుజురాబాద్**



పంచాయతీ ఎన్నికల రోజే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపిపి) రాత పరీక్ష ఉన్నందున ఆ పరీక్షను వాయిదా వేయా లని న్యాయవాది ముక్కెర రాజు ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగు తున్నాయి. అదే రోజున ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాత పరీక్షలను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు నిర్వహిస్తోందని ఆయన అన్నారు. ఏపిపి రాత పరీక్షా కేంద్రాలను కేవలం హైదరాబాద్ లోనే నిర్వహిస్తుండటంతో వేలాది మంది గ్రామీణ ప్రాంతాల న్యాయవాదు లు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని, ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన (ఆర్టికల్ 326) రాజ్యాంగపు హక్కు అని, అంతే కాకుండా ప్రాథమిక హక్కు అయినటువంటి భావ ప్రకటనా స్వేచ్ఛలో (19(1)(a)) భాగంగా అంతర్లీనంగా ఇమిడి ఉందని ఆయన అన్నారు. న్యాయం కోసం పోరాడే న్యాయవాదుల సమస్య పట్ల వెంటనే స్పందించి ఏపిపి రాత పరీక్షను వాయిదా వేసి న్యాయవాదులు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకు నేందుకు పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు పునరాలోచన చేయాలని ఆయన కోరారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**సూర్య మేడిపల్లి/ భీమారం**

రెండు మండలాల్లోని అన్ని గ్రామాలలో జరిగే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బుధవారం రోజు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను, సిబ్బంది బాధ్యతల పంపిణీ, లాజిస్టిక్స్ ఎన్నికల మెటీరియల్స్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికలు శాంతిభద్రతలతో పారదర్శకంగా జరగాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌లు బిఎస్ లత,బి రాజా గౌడ్‌లు, జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి,కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి,శ్రీనివాస్‌లు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, ఎంపీడీవోలు, తహసిల్దార్లు పాల్గొన్నారు.





# గ్రామాల అభివృద్ధికి కేంద్రమే తోడు

## - బీజేపీ అభ్యర్థులను గెలిపించండి - కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పెండింగ్‌లో ఉన్న పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఓటు వేయడానికి ముందుగా ఒక్క క్షణం ఆలోచించాలని కేంద్ర హోంరాష్ట్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. “పల్లె ప్రగతికి పైసలిస్తున్నది కేంద్ర ప్రభుత్వం, మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వమే” అని వివరించారు.

**- కేంద్రం ద్వారా గ్రామాలకు భారీగా నిధుల ప్రవాహం**

ఇప్పటి వరకు గ్రామాల్లో జరిగిన ముఖ్యాభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే జరిగాయని బండి సంజయ్ స్పష్టం చేశారు. వాటిలో ముఖ్యంగా

పల్లెల్లో మోదీ ప్రభుత్వంతో జరిగిన అభివృద్ధి పనులు
రైతు వేదికలు - రూ.10 లక్షల సహాయం
పల్లె ప్రకృతి వనాలు - రూ.4.23 లక్షలు
స్మశానవాటికలు - రూ.11.13 లక్షలు
డంపింగ్ యార్డులు - రూ.2.50 లక్షలు
నర్సరీలు - రూ.1.56 లక్షలు
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు -రూ.12 లక్షలు
ఇంటింటికీ మరుగుదొడ్లు - రూ.12 వేల ప్రోత్సాహం
రాష్ట్ర ఇళ్లలో ప్రతి ఇంటికి - రూ.1.20 లక్షలు కేంద్రం నుంచి
ఎరువుల సబ్సిడీ - ఒక్కో ఎకరానికి రూ.18,600
రేషన్ ద్వారా ఉచిత బియ్యం - ఏటా రూ.8,000 విలువ
ఉజ్వల గ్యాస్ కనెక్షన్ - రూ.2,800 విలువైన కనెక్షన్ ం సిలిండర్‌పై రూ.200 సబ్సిడీ వీధి దీపాలు, హైమాస్టులు- 100% కేంద్ర నిధులు
ఉపాధి హామీ పథకం- 100 రోజుల పనితో మద్దతు
పీఎంజీఎస్‌వై, సీఐఆర్ఎఫ్ ద్వారా రోడ్ల విస్తరణ“కేంద్రం లేకుండా ఈ పనులేవీ జరిగేవి కావు. కాంగ్రెస్- బీఆర్ఎస్ ప్రభుత్వాలు రెండు కూడా గ్రామాలకు నయాపైసా ఇవ్వలేదు” అని అన్నారు.

- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో భారీగా రహదారి ప్రాజెక్టులు బండి సంజయ్ తెచ్చిన కేంద్ర నిధులు వేల కోట్లుగా ఉన్నాయని వివరించారు:

**- జాతీయ రహదారులు (NH)**

కరీంనగర్-వరంగల్ (NH-563)4 లేన్ విస్తరణ - రూ.2146.86 కోట్లు
ఎల్కతుర్తి-సిద్దిపేట (NH-765DG)విస్తరణ - రూ.578 కోట్లు
కరీంనగర్-జగిత్యాల (NH-563)4 లేన్ రోడ్డు - రూ.1900 కోట్లు
సీఆర్ఐఎఫ్ (CRIF) ద్వారా రోడ్లు - మొత్తం రూ.219.5 కోట్లు
కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి, మానకొండూరు, హుజూరాబాద్, హుస్నాబాద్ తదితర మండలాల్లో 150.7 కిమీ మేరకు 12 రోడ్ల నిర్మాణం.
పీఎంజీఎస్‌వై రోడ్లు - రూ.116 కోట్లు
23 మండలాల్లో 191.49 కిమీ రహదారులు, 32 ప్రాజెక్టులు మంజూరు.

**- ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు**

గన్నేరువరం హై లెవల్ బ్రిడ్జ్ - రూ.77 కోట్లు
ఆర్నకొండ-మల్యాల డబుల్ రోడ్డు - రూ.50 కోట్లు
వేములవాడ-సిరికొండ రోడ్డు - రూ.23 కోట్లు
చల్లూరు-కేశవపట్నం రోడ్డు - రూ.25 కోట్లు
బావుపేట్-కురిక్యాల రోడ్డు - రూ.24 కోట్లు
ఇందుర్తి-సుందరగిరి రోడ్డు -రూ.15 కోట్లు

**ప్రజలకు నేరుగా లబ్ధిచేసే సేవా కార్యక్రమాలు**

**బండి సంజయ్ చేపట్టిన ప్రజా సేవా కార్యక్రమాలు:**

విద్యార్థుల కోసం
ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు 20,000 సైకిళ్లు పంపిణీ
త్వరలో 9వ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్లు
1-6 తరగతి పిల్లలకు “మెది కిట్” (బ్యాగ్, బుక్లు, పెన్నులు, పెన్సిళ్లు, జ్యామెట్రీ బాక్స్)
వందలాది పాఠశాలలకు ఫర్నీచర్, మౌలిక సదుపాయాలు
టెన్త్ క్లాస్ విద్యార్థుల పరీక్ష ఫీజులన్నీ చెల్లింపు
ఆరోగ్యరంగంలో
కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి రూ.3 కోట్ల విలువైన అంబులెన్సులు, ఎక్సరే, యంత్రాలు
వేములవాడ, హుస్నాబాద్, జమ్మికుంట, హుజూరాబాద్ ఆసుపత్రులకు రూ.5 కోట్ల ఎక్విప్‌మెంట్
మెడికల్ కాలేజీల్లో వాటర్ ప్లాంట్లు, ఫ్యాన్లు, హాస్టల్ సదుపాయాలు



గ్రామీణ మౌలిక సదుపాయాలు....
కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నేరుగా ఎంపీ లాడ్స్
గ్రామాల్లో బోర్ వెల్స్ ఏర్పాటు
రహదారులు, డ్రైనేజీలు, బ్రిడ్జీలుభారీగా కేంద్ర నిధులు

**- రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు: బండి సంజయ్ విమర్శలు**

కాంగ్రెస్ ప్రభుత్వం 2 ఏళ్లుగా గ్రామ పంచాయతీలకు పైసా ఇవ్వలేదని అన్నారు.“నన్ను కోసినా నయా పైసా రాదు” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న మాటే వారి వైఫల్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పాలనలో సర్పంచులు అప్పుల్లో పడి ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తుచేశారు.“నిధులే లేని ప్రభుత్వాల అభ్యర్థులను గెలిపిస్తే గ్రామానికి లాభమా?” అని ప్రశ్నించారు. “పనిచేసేవారిని గెలిపించండి%ూ% గ్రామాభివృద్ధికి నిధులు తెచ్చేది బీజేపీ మాత్రమే. మోదీ నాయకత్వంలోని బీజేపీ అభ్యర్థులను బలపరిచితేనే పల్లెలు ప్రగతి పథంలో సాగుతాయి.”“కాంగ్రెస్-బీఆర్ఎస్ లు ఇచ్చేది హామీలు మాత్రమే%ూ% కేంద్రం ఇస్తోంది అభివృద్ధి.”“మీ విలువైన ఓటు అనే ఆయుధంతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించే వారినే గెలిపించండి.”అని ప్రజలకు సంజయ్ పిలుపునిచ్చారు.



